ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 7-3-2025 సమయం. 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి అన్ని పార్టీల ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం రేపు సమావేశం నిర్వహిస్తుంది.
2. రాష్ట్రంలో వివిధ నియోజకవర్గాల్లో 3500 ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చేందుకు ప్రభుత్వం వచ్చే వారం ఒక కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు.
3. మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి బస్సులను ప్రభుత్వం రేపు ప్రారంభించనుంది.
4. పరిశుభ్రమైన, కాలుష్య రహితమైన బొగ్గు ఇంధనానికి సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్ ఐఐటీ కోల్ ఇండియా లిమిటెడ్ ఒక అవగాహన పత్రంపై ఈరోజు సంతకాలు చేశాయి.

**ALL PARTY**

కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన రేపు ఉదయం 11 గంటలకు ప్రజాభవన్ లో ఈ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం వద్ద అపరిష్కృతంగా ఉన్న రాష్ట్రానికి సంబంధించిన వివిధ సమస్యలపై చర్చించనున్నారు. పెండింగ్లో ఉన్న సమస్యలపై ఎంపీలు రాష్ట్రం పక్షాన పార్లమెంట్ లో, కేంద్ర ప్రభుత్వం వద్ద మాట్లాడాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రయత్నం చేస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల తో పాటు రాష్ట్రానికి సంబంధించిన ఎంపీలందరిని శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్వయంగా ఫోన్ చేసి సమావేశానికి ఆహ్వానించారు.

**HOUSES**

రాష్ట్యంలో వివిధ నియోజకవర్గాల్లో 3500 ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చేందుకు ప్రభుత్వం వచ్చే వారం ఒక కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో విలేఖరులతో మాట్లాడుతూ ఆయన, పేదలకు సేవ చేసే లక్ష్యంతోఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అయిందని మంత్రి చెప్పారు. (bite) ఈ రోజు మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి సాగు, త్రాగునీటి సరఫరా, మున్నేరు రిటైనింగు వాల్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రోడ్డు మరమ్మతు, అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాగార్జున సాగర్, పాలేరు రిజర్వాయర్లలో ఉన్న నీటిని సమర్ధవంతంగా వినియోగించుకోవాలని మంత్రి ఆదేశించారు. అనంతరం ఆయన వికసిత భారత్ యువ పార్లమెంట్ కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను ఈ రోజు కూసుమంచి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.

SLBC

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంటలో SLBC సొరంగంలో చిక్కుకున్నఎనిమిది మంది కార్మికుల ఆచూకీ కోసం సహాయక చర్యలలో భాగంగా ఈరోజు IIT మద్రాస్ కు చెందిన నలుగురు రోబోటిక్ నిపుణుల బృందం అన్వి  సొరంగంలోకి వెళ్ళింది. నిన్న ఒకసారి రోబోటిక్ నిపుణులు సొరంగం లోపల పరిసరాలను పరిశీలించి వచ్చారు. ఈరోజు మరోసారి పరిస్థితులను గమనించి అన్వీ రోబోటిక్ సాయాన్ని తీసుకున్నారు. 14వ రోజు కూడా గాలింపు కొనసాగుతోంది.

D A

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ-ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డిఏ ప్రకటిస్తున్నట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2.5 శాతం డీఏ వల్ల ఆర్టీసీ పై ప్రతి నెల 3.6 కోట్ల రూపాయల భారం పడనుందని వెల్లడించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తరువాత ఇప్పటి వరకు 150 కోట్ల మంది మహిళలు దాదాపు 5 వేల కోట్ల రూపాయలు విలువైన ప్రయాణాన్ని ఉచితంగా చేశారని చెప్పారు. కాగా, మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి బస్సులను ప్రభుత్వం రేపు ప్రారంభించనుంది. మొదటి దశలో 150 బస్సులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క రేపు లాంఛనంగా ప్రారంభిస్తారు.

////BREAK///

**బ్రేక్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ని సబ్ స్క్రైబ్ చేయండి.

FISHERIES

హైదరాబాదులో రేపు మత్స్యశాఖ అంకుర పరిశ్రమల సదస్సు 2.0 జరుగుతుంది కేంద్ర మత్స్య పశుసంవర్ధక పాడి పరిశ్రమల మంత్రిత్వ శాఖ కింద పని చేసే ఫిషరీస్ విభాగం నిర్వహించే ఈ

సదస్సులో ఈ రంగంలో సృజనాత్మకతను పెంపొందించేందుకు ముఖ్యమైన భాగస్వాములతో చర్చలు జరుపుతారు. మత్స్య ఆక్వా కల్చర్ రంగంలో అంకుర పరిశ్రమలకు గల అవకాశాలు, ఈ రంగంలో ఈ కామర్స్ కల అవకాశాల గురించి చర్చిస్తారు.

IIT COAL INDIA

పరిశుభ్రమైన, కాలుష్య రహితమైన బొగ్గు ఇంధనానికి సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్ ఐఐటీ కోల్ ఇండియా లిమిటెడ్ ఒక అవగాహన పత్రంపై ఈరోజు సంతకాలు చేశాయి. IIT Hyderabad లో 98 కోట్ల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసే ఈ సంస్థకు సంబంధించిన ఒప్పందంపై కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో సంతకాలు జరిగాయి దేశం అత్యాధునిక పరిశుభ్రమైన బొగ్గు సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధిపరిచి నికర కాలుష్యాన్ని సున్నా చేసేందుకు సంబంధించిన తన బాధ్యతలకు అనుగుణంగా బొగ్గు వనరులను సుస్థిరంగా వాడుకునే లక్ష్యంతో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ సంస్థను ఏర్పాటు చేస్తారు.

SOUND BITE NIRMAL

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్మల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని అంతరిక్ష రంగంలో సైతం రాణిస్తున్నారని పేర్కొన్నారు. (bite)

MULUGU

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో పాటు వెసులుబాట్లు కల్పిస్తున్నది దానికి తగినట్లుగా మహిళలు అన్ని రంగాల్లో తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు పురుషులకు ధీటుగా మహిళలు కూడా అటవీ శాఖలో ధైర్యంగా విధులు నిర్వహించవచ్చని ఏటూరునాగారం డివిజన్ అటవీశాఖలో మహిళా

అధికారులు నిరూపిస్తున్నారు ఈ సందర్భంగా నార్త్ రేంజ్ ఇంచార్జ్ ఆఫీసర్ అప్సరున్నీసా ఆకాశవాణి తో మాట్లాడుతూ (BITE)

HANUMAKONDA

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హనుమకొండ, వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బి. నిర్మల గీతాంబ ముఖ్యాతిధిగా పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ముఖ్యాతిథిగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ డి. రాజేష్ బాబు హాజరయ్యారు.

MANAGE

జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వహణ సంస్థ మేనేజ్ ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. Nin మాజీ డైరెక్టర్ MS బాంజి మహిళా రైతులు సులోచన దమయంతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సేంద్రియ పద్ధతుల్లో కూరగాయలు వరి పూల సాగు చేస్తున్న ఈ రైతులు తమ అనుభవాలను పంచుకున్నారు.

WEATHER

తెలంగాణలో అక్కడక్కడ రానున్న మూడు రోజుల్లో ఉదయం వేళల్లో పొగ మంచు నెలకొంటుందని వాతావరణ శాఖ తెలియజేసింది. హైదరాబాద్లో తన రోజు వరి వాతావరణం నివేదికను వెలువరిస్తూ వాతావరణ కేంద్రం రానున్న రెండు రోజుల్లో గరిష్ట కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు మూడు డిగ్రీలు తక్కువగా ఉంటాయని తెలియజేస్తుంది. గత 24 గంటల్లో అత్యధికంగా మెదక్ జిల్లాలో 38.3 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదయింది.

IPS

తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం 21 మంది ఐపీఎస్ అధికారులను ఈరోజు బదిలీ చేస్తుంది తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ టి.ఎస్.పి.ఎఫ్ డైరెక్టర్ జనరల్ అనిల్ కుమార్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా లతో సహా 21 మంది ఐపీఎస్ అధికారుల బదిలీలకు

ఉత్తర్వులు జారీ చేశారు డాక్టర్ అనిల్ కుమార్ ను సిబ్బంది వ్యవహారాల అదనపు డైరెక్టర్ జనరల్ గా బదిలీ చేయగా ఆ పదవిలో పూర్తి అదనపు బాధ్యతలో ఉన్న మహేష్ భగవత్ ను రిలీవ్ చేశారు. మహేష్ భగవత్ తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యేంతవరకు టీఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తారు

NALGONDA
నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రేపు అన్ని కోర్టు ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం నాగరాజు తెలిపారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో శనివారం నిర్మల్ జిల్లా లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్ తెలిపారు. నిర్మల్ ,ఖానాపూర్ బైంసా జరిగే లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

PEDDAPALLI
పెద్దపల్లి నుండి కూనారం వెళ్లే రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని, పనులను వేగవంతం చేయాలని రైల్వే అధికారులను ఆదేశించారు.

BHADRADRI:
శ్రీ సీతారామచంద్ర స్వామి తిరుకల్యాణం పట్టాభిషేకం పర్వదినానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ముఖ్య కూడళ్ళలో భక్తులు అధికంగా బస చేసే ప్రదేశాలలో టెంపరరీ మరియు శాశ్వతంగా నిర్మాణం చేపట్టే టాయిలెట్ల పనులు వేగవంతం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గ్రామపంచాయతీ ద్వారా నిర్మాణం చేపడుతున్న సులభ కాంప్లెక్సు, తాత్కాలిక మరుగుదొడ్ల పనులు అధిక సిబ్బందిని నియమించి ఈ నెల 25వ తారీకు వరకు పూర్తి కావాలని అన్నారు.